## గౌరవ న్యాయమూర్తి శ్రీ కె.శరత్రి ట్

## రిట్ పిటిషన్ నెం. 100/2021

**ఉత్తర్వు:-**

పిటిషనర్ తరపు ప్రాజ్ఞ న్యాయవాది శ్రీ ఎం.వి.రామ రావ్ మరియు హోంశాఖ ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది ప్రతివాదుల తరపున హాజరవ్వగా వాదనలు విన్నాము.

2. పిటిషనర్ హైదరాబాద్ లో జి.సి.పి లో అసిస్టెంట్ మేనేజర్ గా పని చేస్తూ 12-03-2018 న మృతి చెందిన జి.ఎ.శ్యామ్ సుందర్ కుమార్తె అని పిటిషనర్ తరపు న్యాయవాది పేర్కొన్నారు. పిటిషనర్ బి.కామ్. డిగ్రీ కలిగి ఉన్నారని మరియు ఆమే తన తండ్రి మరణం కారణంగా కారుణ్య ప్రాతిపదికన నియాకమానికి పూర్తి అర్హురాలు. పిటిషనర్ 2007 లో వివాహం జరిగినా అదే ఏడాది విభేధాలు తలెత్తాయని, తండ్రి చనిపోవడానికి ముందే భర్త తనను వదిలివేయడంతో పిటిషనర్ ఇప్పటికీ తల్లి తండ్రుల వద్దే ఉంది.తహశీల్దార్, ముషీరాబాద్ తాసిల్, హైదరాబాద్ జారీ చేసిన

ప్రొసీడింగ్స్ నెం. ఎఫ్/4483/2018, తేదీ : 16-10-2018 ద్వారా, ఆదాయం లేని, ఆధారపడిన మరియు నాన్ - రీ మ్యారిడ్ సర్టిఫికెట్ల ప్రకారం ఆమే తన తల్లి తండ్రులపై నే పూర్తిగా ఆధార పది ఉందని స్పష్టమవుతుంది. పిటిషనర్కు తన జీవనోపాధిని సంపాదించడానికి ఇతర మార్గాలు లేవు.

3. పిటిషనర్ తండ్రి మరణించిన తర్వాత ఆమే తల్లి ప్రతివాది నెం.2కు, పిటిషనర్ కు కారుణ్య నియామకం కల్పించాలని అబ్యర్దించారానీ, కుటుంబం లో సంపాదించే ఇతర సభ్యులెవరు లేరని 23-06-2018 న దరఖాస్తు చేశారని పిటిషనర్ తరపు న్యాయవాది పేర్కొన్నారు. 23-06-2018, 06-10-2018 తేదీలలో పిటిషనర్ ప్రతివాది నెం.2 కు ఇలాంటి దరఖాస్తులు చేశారు. ఈ మేరకు పిటిషనర్ తల్లి, సోదరుడు 06-10-2018 న ఉమ్మడిగా పిటిషన్ దాఖలు చేశారు. పైన పేర్కొన్న అభ్యర్థన ప్రతివాది నెం.2, ప్రొసీడింగ్స్ తేదీ 31-10-2018 ప్రకారం ప్రభుత్వానికి పంపబడింది.దాదాపు ఏడాదిన్నర పాటు ఈ అంశమును పెండిగులో వుంచాక ప్రతివాది నెం.1 తిరస్కరణ ఉత్తర్వులు మేమో నెం.1228/సర్-IV/ఏ2/2018 ద్వారా తేదీ 16-

01-2020 న జారీ చేశారు. అందువల్ల, ఈ రిట్ పిటిషన్ దాఖలు చేశారు.

4. తేదీ 12-08-2023 నాటి మేమో నెం.60681/సర్.ఎ/2003-1, మరియు జి.ఓ.ఎం.ఎస్.నెం.350, సాధారణ పరిపాలన (సర్వీసెస్-ఎ) శాఖ, తేదీ 30-07-1999 సూచనల మేరకు ప్రభుత్వం జారీ చేసిన తిరస్కరణ ఉత్తర్వులను హోం శాఖ ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది నివేదించారు.

5. 06-06-2018న తహశీల్దార్, ముషీరాబాద్ మండలం, రెవెన్యూ శాఖ జారీ చేసిన కుటుంబ సభ్యుల ధృవీకరన పత్రం మరియు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, సికింద్రాబాద్ డివిజన్ జారీ చేసిన ఫైనాన్షియల్ స్టేటస్ సెర్టిఫికేట్ లెటర్ నెం.ఎ/3337/2018, తేదీ 26-09-2018 ప్రకారం *పిటిషనర్కు* ఒక చిన్న తమ్ముడు ఉన్నడాని స్పష్టంగా తెలుస్తుందని ప్రాజ్ఞ ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది నివేదించారు.

6. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ప్రతివాదులు తేదీ 12-08-2003 నాటి ప్రభుత్వ మేమో నెం.60681/సర్.ఎ/2003-1, పై ఆధారపడి పిటీషనర్ కేసుకు తిరస్కరించారని ఈ న్యాయస్థానం అభిప్రాయపడింది.పైన పేర్కొనబడిన మేమో ప్రకారం మరణించిన ప్రభుత్వ ఉద్యోగికి పెద్ద లేదా చిన్న సోదరులు లేదా సోదరీమణులు లేని వివాహిత కుమార్తె మాత్రమే ఉన్నప్పుడు మరియు మరణించిన ప్రభుత్వ ఉద్యోగి యొక్క జీవిత భాగస్వామి కారుణ్య నియామకం పొందడానికి ఇష్టపడనప్పుడు, అటువంటి వివాహిత కుమార్తెను కారుణ్య నియామకానికి పరిగణలోనికి తీసుకోవచ్చని స్పష్టంగా పేర్కొనబడింది.

7. కుటుంబ యజమాని మరణంతో అకస్మాత్తుగా తీవ్ర సంక్షోబంలో కూరుకుపోయే ఆ కుటుంబానికి తక్షణ ఉపశమనం కలిగించే ఏకైక లక్ష్యాన్ని కారుణ్య నియామక పధకం అందిస్తుంది. అందువల్ల, మరణించిన/అసమర్ధుడైన ఉద్యోగి తన మరణము లేదా అసమర్దత సమయంలో అతని కుటుంబ ఆర్ధిక పరిస్థితి లేదా దుర్బలత్వం తో సంబంధం లేకుండా కారుణ్య నియామకం

చేయలేము. కారుణ్య ఉద్యోగం అనేది మరణించిన లేదా నిస్సత్తువతో ఉన్న ఉద్యోగిపై ఆధారపడిన వారిలో ఒకరికి మాత్రమే అనుమతింపదగినది.

8. కారుణ్య నియామక పథకం 03-10-1977 నాటి సాధారణ పరిపాలన (సర్వీసెస్-ఎ) విభాగం, జి.ఓ.ఎం.ఎస్.నెం.687 లో ప్రవేశపెట్టబడింది మరియు ఇందులో వివాహిత కుమార్తె కు కారుణ్య నియామకం కల్పించే నిబంధన లేదు.తదనంతరం చిన్న/పెద్ద సోదరులు లేదా సోదరీమనులు లేని వివాహిత కుమార్తె కు ప్రభుత్వం ఈ ప్రయోజనాన్ని విస్తరించింది.ప్రభుత్వం తేదీ 30-07-1999 న సాధారణ ప్రరిపాలన శాఖ ద్వారా జి.ఓ.ఎం.ఎస్.నెం.350 ను జారీ చేసింది మరియు మేమో నెం.60681/ఎస్.ఆర్.ఎ/2003-1, తేదీ 12-08-2003 ద్వారా పేర్కొనబడిన జి.ఓ. కు వివరణ ఇచ్చింది.

9. తేదీ 30-07-1999 నాటి జి.ఓ.ఎం.ఎస్.నెం.350, సాధారణ పరిపాలన (సర్వీసెస్-ఎ) శాఖ యొక్క సంబదిత భాగం ఈ క్రింది విధంగా ఉంది.

*మరణించిన ప్రభుత్వ ఉద్యోగికి, పెద్ద లేదా చిన్న సోదరులు లేదా సోదరీమనులు లేనటువంటి వివాహిత కుమార్తె మాత్రమే ఉన్నప్పుడు మరియు మరణించిన ప్రభుత్వ ఉద్యోగి యొక్క భార్య కారుణ్య నియామకాన్ని పొందడానికి ఇష్టపడనపుడు, అటువంటి వివాహిత కుమార్తె మరణించిన ప్రభుత్వ ఉద్యోగిపై ఆదారపడినట్లైతే కారుణ్య నియామకానికి పరిగణలోనికి తీసుకోవచ్చు.*

ప్రస్తుత కేసులో, పిటిషనర్కు తమ్ముడు ఉన్నాడని, మరియు చనిపోయిన ఉద్యోగికి  పిటిషనర్ వివాహమైన కుమార్తెయని అంగీకరించారు.

10. ఈ నేపథ్యంలో కారుణ్య నియామకం పొందడానికి పిటిషనర్ అనర్హులని, పిటిషనర్ కేసును ప్రతివాదులచే సక్రమంగానే తిరస్కరించబడింది. దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ రిట్ పిటిషన్ కొట్టి వేయడానికి అర్హమైంది.

11. దీని ప్రకారం ఈ రిట్ పిటిషన్ కొట్టివేయబడింది. ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులు లేవు.

12. మిగిలి ఉన్న ఇతర దరఖాస్తులు ఏవైనా ఉంటే అవి ముగించబడినవి.

____________________

**న్యాయమూర్తి, కె. శరత్**

తేదీః06.03.2023